# చేతిలో బెల్లం

చేతిలో బెల్లం
వున్నంతసేపే
కాకి బలగమంతా
ఆ సేతిలో బెల్లం!
అయిపోగానే
ఎవరు రారు వెంటా! ||సేతి||

ఒంట్లో సత్తువ వున్నంతసేపే
ఉంది నీకు జంటా!
ఆ ఒంట్లో సత్తువ సన్నగిల్లుతే
ఎవరు రారు వెంట! ||సేతి||

ప్రమిదలో నూనె వున్నంతసేపే
దివ్వె వెలుగులంతా!
ఆ ప్రమిదలో నూనె అయిపోగానె
దీపమారునంటా! ||సేతి||

ధన ధాన్యాలూ
భోగ భాగ్యములు
క్షణిక సుఖములంట
సెర్లో చేపలు సెల్లిపోగనే
కొంగ లోలకంటా! ||సేతి||